

# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

ఆదివారం 30-11-2025 పేజీలు : 12


వరంగల్, నవంబర్ 29 :

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఇప్పుడిప్పుడే రాజకీయాలు వేడెక్కుతున్నాయి. మొదటి విడత ఎన్నికలు జరిగే గ్రామాల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. దీంతో గ్రామాల్లో రాజకీయ సందడి నెలకొన్నది. బీసీలు, జనరల్‌కు కేటాయించిన సర్పంచ్ స్థానాల్లో పోటీ తీవ్రంగా ఉన్నది. ఏడాదిన్నర కాలంగా ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయా అని చూస్తు న్న ఆశావహులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. ఇప్పట్లో ఎన్నికలు జరిగవని కొందరు భావించినప్పటికీ, అకస్మాత్తుగా ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లడంతో మొదటి విడతలో పోటీ చేసే అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల్లో పోటీ చేయాలంటే సర్పంచ్ అభ్యర్థికి కనీసం 10 నుంచి 50 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుండగా, వార్డు సభ్యులకు పోటీచేసే అభ్యర్థులకు లక్ష రూపాయల వరకైనా ఖర్చు అవుతు న్నాయి. ఈ నేపథ్యంలో డబ్బుల కోసం అప్పులు చేసే పరిస్థితి నెలకొన్నది. అలాగే పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా బ్యాంకుల్లో కరెంట్ అకౌంట్ తీయాలనే నిబంధన ఉండడంతో బ్యాంకుల వద్ద అభ్యర్థులు పడి గాపులు కాస్తున్నారు. చివరి రోజు నామినేషన్లు ముగిసే నాటికి కూడా కొందరికి బ్యాంక్ అకౌంట్లు అందక పోవడంతో నామినేషన్ వేయకుండా ఉండాల్సిన పరి స్థితి ఏర్పడింది.

# పల్లెల్లో వేడెక్కిన రాజకీయాలు



- ప్రచార వ్యూహాల్లో అభ్యర్థులు, - మందు, డబ్బు పంపిణీపై నిమగ్నమైన ప్రధాన నాయకులు - ఇంటింటి ప్రచారంలో నిమగ్నం



## వరంగల్ అభివృద్ధికి కేంద్రం ప్రత్యేక శ్రద్ధ

### మంత్రి జి. కిషన్ రెడ్డి

**హన్మకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 29, (ప్రజాజ్యోతి):** వరంగల్ నగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ. కిషన్ రెడ్డి తెలిపారు. వందే భారత ద్వారా వరంగల్ చేరుకున్న మంత్రి రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు, భద్రకాళి, వేయిస్తంభాల ఆలయాలు, ఆర్ఎంయు యూనిట్‌ను పరిశీలించారు. హరిత కాకతీయ హొటల్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో నగరంలోని అమృత్, హృదయ్, స్మార్ట్ సిటీ, ఆర్కియాలజీ ప్రాజెక్టుల పురోగతిని అధికారులు వివరించారు.

మిగతా 3లో...



## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

ముఖ్యఅతిథి మాజీ ఎమ్మెల్యే పెద్ది

మిగతా 4లో...

## "గురీజాల గ్రామ అభివృద్ధికి కృషిచేసిన బి.ఆర్.ఎస్ పార్టీకి ఓటు వేయాలి"

**మండల పార్టీ ఇన్చార్జి నామాల సత్యనారాయణ**



**నర్సంపేట నవంబర్ 29 (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా నర్సంపేట మండలంలోని గురీజాల గ్రామంలో బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్నపెల్లి నరసింహం అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మండల పార్టీ ఇంచార్జి నామాల సత్యనారాయణ మాట్లాడుతూ గురీజాల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో సిసి రోడ్లు వేయించారని రైతు భవనం కట్టించారని అదేవిధంగా గురీజాల గ్రామానికి డబుల్ రోడ్డు మంజూరు చేయించారని అదేవిధంగా స్కూల్ కు అదనపు గదులు మంజూరు చేయించి నిర్మాణాలు కూడా చేయించారని గ్రామంలో ఎవరైన ప్రైవేటు హాస్పిటల్లో వైద్యం చేయించుకుంటే వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు ఇప్పించారని గతంలో తుఫాను వస్తే గ్రామంలోని రైతులకు పార్టీలకు అతీతంగా చాలామందికి నష్టపరిహారం కింద చెక్కులు ఇప్పించారని ఇలా గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేపించారని అభివృద్ధిని కోరుకునే మన నర్సంపేట నియోజకవర్గ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచడం కోసం టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గురీజాలలోగెలిపించాలనిఆయనకోరారు. ఈకార్యక్రమంలోమాజీ వ జా వ్ర తి నిధు లు, మండలనాయకులు, గ్రామపార్టీ నాయకులు,సానుభూతిపరులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విద్యాసాధనకై విద్యార్థులు పోరాడాలి

**పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు**




**నర్సంపేట నవంబర్ 29 (ప్రజా జ్యోతి):** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పి.డి.ఎస్.యు) ఉమ్మడి వరంగల్ జిల్లా 23వ మహాసభ సందర్భంగా నర్సంపేటలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది. అనంతరం బిగిపిడికి జెండాను జిల్లా అధ్యక్షుడు గుర్రం అజయ్ జెండాను ఎగరవేయగా ప్రతినిధుల సభలో అమరవీరుల సంతాప తీర్మానాన్ని పి.డి.ఎస్.యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ ప్రవేశపెట్టాడు ఈ మహాసభకు ముఖ్యవక్త గా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల దిక్సూచి పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం అని కొనియాడారు ప్రగతిశీల భావజాలం వ్యాప్తి జరగాలంటే పి.డి.ఎస్.యూ లాంటి విప్లవ విద్యార్థి సంఘం చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు గత 50 సంవత్సరాలుగా దేశంలోని పీడత,తడిత ప్రజల విద్యార్థుల భవిష్యత్తే ప్రధాన ధ్యేయంగా వారి అభివృద్ధి కోసం ప్రభుత్వ విద్యా బలోపేతం కావాలని,శాస్త్రీయ విద్యా సాధనకై, అందరికీ సమానమైన విద్యను అందించాలని అలుపెరుగని పోరు నిర్వహించిందని. ఈ క్రమంలో పోలీసు నిర్బంధాలను తప్పుడు కేసులను,మత ఉన్మాదుల దాడులను ఎదిరించి తెలుగు నేలపై సువర్ణ అక్షరాలతో చరిత్రను సృష్టించిందని అన్నారు. ఎన్నో ఉద్యమాలు నిర్వహించి పేద విద్యార్థుల గొంతుగా నిలిచింది ఈ క్రమంలో ప్రభుత్వ నిర్బంధంలో అనేకమంది విద్యార్థి నాయకులు తమ ప్రాణాలను ఈ సమాజం కోసం అర్పించారు వారిలో జార్జిరెడ్డి జంపాల చంద్రశేఖర్, దుస్సా చేరాలు, ప్రసాద్,శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, చేరాలు, రంగవల్లి,వీరన్న,యానాల మల్లారెడ్డి వీరందరూ శాస్త్రీయ విద్యాసాధనకై, సమాజంలో అందరికీ సమానమైన విద్య,అసమానతలు లేనటువంటి సమ సమాజ స్థాపన కోసం తమ జీవితాలను త్యాగం చేశారు వారి ఆశయ సాధనలో విద్యార్థులు ప్రగతిశీల ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు.అనంతరం జిల్లా నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని,పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని,ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలని, సంక్షేమ హాస్టళ్లకు గురుకులాలకు సొంత భవనాలు నిర్మించి మౌలిక వసతులు మెరుగుపరచాలని, ప్రైవేటు యూనివర్సిటీలను రద్దు చేయాలని, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చి పకడ్బందీగా అమలు చేయాలని, విద్యా రంగంలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని పలు తీర్మానాలను సభ ఆమోదించింది. ఉద్యమాన్ని సమీక్షించుకొని భవిష్యత్ కార్యాచరణ తీసుకొని విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బలమైన విద్యార్థి ఉద్యమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు మాజీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజు, పిడిఎస్యుజిల్లా నాయకులు పర్వాన్,ఎడవెల్లిఅనిల్,సిద్ధు,సుభాష్చంద్రబోస్,రాకేష్,సాయి,వినయ్,నవీన్,పవన్, శ్రీధర్ అఖిల్, రాము విక్రమ్, వివిధ మండలాల విద్యార్థి ప్రతినిధులు హాజరయ్యారు.

## గడ్డి గాని పల్లి లో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, నవంబర్ 29:** పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా జంగేడు పరిధిలోని గడ్డిగానిపల్లి గ్రామంలో తహశీల్దార్ భూపాలపల్లి ఆదేశముల మేరకు శనివారం రోజున పౌరహక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశం కు హాజరైన మండల గిర్దవారు రామస్వామి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ,పౌర హక్కుల దినోత్సవం ప్రాముఖ్యత గురించి వివరిస్తూ ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు, చట్టం ప్రకారం సమాన రక్షణ మరియు మానవ గౌరవం కల్పించడం, తద్వారా సమాజంలో సహనం, సమానత్వం మరియు సామరస్యాన్ని ప్రోత్సహించడం. ఈ రోజును జరుపుకోవడం ద్వారా పౌరుల హక్కుల గురించి అవగాహన కల్పించడం, వివక్షను అంతం చేయడం మరియు ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం వంటి అంశాలపై వివరించారు. ఈ సమావేశంలో పున్నంచందర్ ఏ.ఎస్ ఐ,జి.పి. ఓ బండి శ్రీనివాస్, మరియు కార్యాలయ సిబ్బంది వరుణ్,తరుణ్ గ్రామప్రజలు పాల్గొన్నారు.

## -బీజేపీతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యం

**-సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటేస్తే, గ్రామ పంచాయతీలకు నయా పైసా రాదు**

**-బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్.**

**-వరంగల్ జిల్లా స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ మొండిచేయి**

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.**



**వర్ధన్నపేట నవంబర్ 29, ప్రజా జ్యోతి:** గ్రామ పంచాయతీల్లో జరిగే ప్రతి అభివృద్ధి పనికి కేంద్రమే నిధులు ఇస్తోందనేది సత్యం. కాబట్టి బిజెపికి ఓటేస్తేనే గ్రామాలకు మరిన్ని నిధులు, మరింత అభివృద్ధి సాధ్యమని గంట రవికుమార్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా శనివారం వర్ధన్నపేట మండలం, కత్రియాల, కదరిగూడెం మరియు పలు గ్రామాల్లో సర్పంచ్, వార్డు మెంబర్లుగా నామినేషన్లు దాఖలు చేయించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ మరియు జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, అధికారంలోకి రావడానికి ముందు కాంగ్రెస్ ఇచ్చిన అనేక హామీలను నెరవేర్చడంలో విఫలమైందని జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మండి పడ్డారు. మహిళలకు 2500 రూపాయల పింఛన్లు, రైతు రుణమాఫీ, ఉచిత యూరియా సరఫరా వంటి కీలక వాగ్దానాలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మార్గనిర్దేశనం చేశారు.

**రైతుల సమస్యల నిర్లక్ష్యం:** పంట సాయం అందించడంలో జాప్యం, రైతు సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ వైఫల్యం మరియు పంటలకు మద్దతు ధర చట్టపరమైన హామీని ఇవ్వకపోవడం వంటివి గ్రామీణ ప్రాంతాల్లో రైతుల నుండి వ్యతిరేకతకు ప్రజలు స్థానిక ఎన్నికలతో బుద్ధి చెప్పే అవకాశం వచ్చిందని అన్నారు.

**బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్:** 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో, కాంగ్రెస్ పార్టీ తమ కామారెడ్డి డిక్లరేషన్ లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని వాగ్దానం చేసి బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవో 46 ప్రకారం, బీసీలకు కేవలం 17% రిజర్వేషన్లు మాత్రమే కేటాయించారని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్, జిల్లా కార్యదర్శి జడ సతీష్, అధికార ప్రతినిధి మహేందర్ రెడ్డి, పర్వతాగిరి మండల. అధ్యక్షులు భిక్షపతి యాదవ్, మండల నాయకులు కుడికల శ్రీధర్, దేవేందర్ గౌడ్ మరియు జిల్లా కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి. పింగిలి రాజేందర్ రెడ్డి .నాయకులు చిర్రా కిరణ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండండి

**జిల్లాలో అకాల వర్షాల నేపథ్యంలో తహశీల్దార్ సూచనలు**




**ఖానాపూర్/నవంబర్ 30(ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లా వ్యాప్తంగా నేడు, రేపు అధిక వర్షాలు కురువనున్నాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో తహశీల్దార్ రమేష్ రైతులకు పలు సూచన చేశారు. మండలంలో వరి కోతలు మొదలైనందున వర్షాలతో ధాన్యం రాశులు, ఇతర పంటలు తడవకుండా రాశులపై కప్పుకునేందుకు టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వ్యవసాయ పొలాల వద్ద ఉన్న రైతులు పిడుగుపాటు మొదలగు ప్రకృతి వైపరీత్యాలకు గురవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# దుంపిల్లపల్లి గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దేవరకొండ ప్రభాకర్



**ప్రజాజ్యోతి రేగొండ నవంబర్ 29:**
దుంపిల్లపల్లి గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి గారి ఆధ్వర్యంలో నామినేషన్ వేసిన దేవరకొండ ప్రభాకర్ ఈ సమావేశంలో దుగ్యాల స్వామి మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో అన్ని పార్టీల నాయకులు మా ఎరుకల జాతికి %ూ% రిజర్వేషన్ లో అవకాశలు వచ్చినప్పటికి రాజకీయంగా మా జాతికి అవకాశం ఇవ్వకుండా అనగాతొక్కలని చూస్తున్నారు అంతేకాకుండా రాజకీయ పార్టీలకు మా ఎరుకల కులస్తుల ఓట్లు మాత్రం కావాలి కానీ మాకు రాజకీయంగా అవకాశలు మాత్రం ఇవ్వరు అందుకు దిటుగా శనివారం రోజున దుంపిల్లపల్లి గ్రామ పంచాయతీ %ూ% రిజర్వేషన్ లో గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా దేవరకొండ ప్రభాకర్ ను నామినేషన్ వేయించిన మి దుగ్యాల స్వామి ఈ కార్యక్రమంలో రేగొండ మండల అధ్యక్షులు దేవరకొండ సారంగం మరియు దేవరకొండ ప్రశాంత్ దేవరకొండ అనిల్ చుట్టకుల సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**వరంగల్,కాజీపేట్ రైల్వే స్టేషన్లలో అమ్మవారి చిత్రపటాలు ఏర్పాటుకు**

**కేంద్ర మంత్రికి కిషన్ రెడ్డికి వినతిపత్రం అందించారు**



**హనుమకొండ నవంబర్ 29(ప్రజాజ్యోతి):**
వరంగల్ మహానగరంలో చారిత్రక ప్రాధాన్యం కలిగిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి శనివారం సందర్శించారు. ఆలయ ప్రవేశ ద్వారం వద్ద దేవస్థాన ధర్మకర్తలు ఓరుగంటి పూర్ణచందర్, మోతుకూరి మయూరి రామేశ్వర్ రావు, నార్ల సుగుణ, జారతి వెంకటేశ్వర్లు, బింగి సతీశ్, అనంతుల శ్రీనివాస్, మూగ శ్రీనివాస్ రావు,తొనుపునూరి వీరన్న, కార్యనిర్వహణాధికారి రామల సునీత, వేద పండితులు పూర్ణకుంభంతో, మంగళ వాద్యాల నాదంతో ఘన స్వాగతం పలికారు.తరువాత కేంద్ర మంత్రి గోశాలకు వెళ్లి గోవులకు గోగ్రాసం పెట్టి, ఆది శంకరాచార్యులు, వల్లభ గణపతులను దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారి గర్భగుడి చుట్టూ ప్రదక్షిణ చేసి, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మహా మండపంలో అర్చకులు, వేదపండితులు కిషన్ రెడ్డికి మహా దాశీర్వచనం చేసి, శేషవస్త్రాలు బాహూకరించి, ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా దేవస్థాన ధర్మకర్తలు వరంగల్, కాజీపేట్ రైల్వే స్టేషన్లలో అమ్మవారి చిత్రపటాలు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి వినతిపత్రం సమర్పించారు.కార్యక్రమంలో రావు పద్మ, గంట రవికుమార్, డాక్టర్ కాళీప్రసాద్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, ఆరూరి రమేష్, మర్తినేని ధర్మారావు, ప్రొఫెసర్ సీతారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.అమ్మవారిని ఎన్నికల అబ్జర్వర్‌తో పాటు పలువురు ప్రముఖులు కూడా దర్శించుకున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి, సహాయ కమిషనర్ రామల సునీత తెలియజేశారు.

# వరంగల్ అభివృద్ధికి కేంద్రం ప్రత్యేక శ్రద్ధ మంత్రి జీ. కిషన్ రెడ్డి







**హన్మకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 29, (ప్రజాజ్యోతి):**
వరంగల్ నగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ. కిషన్ రెడ్డి తెలిపారు. వందే భారత ద్వారా వరంగల్ చేరుకున్న మంత్రి రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు, భద్రకాళి, వేయిస్తంభాల ఆలయాలు, ఆర్‌ఎంయు యూనిట్‌ను పరిశీలించారు.హరిత కాకతీయ హెూటల్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో నగరంలోని అమృత్, హృదయ్, స్మార్ట్ సిటీ, ఆర్కియాలజీ ప్రాజెక్టుల పురోగతిని అధికారులు వివరించారు. వరంగల్ రైల్వే స్టేషన్ దేశంలో మొదటగా ఆధునీకరణ పూర్తిచేసుకున్న స్టేషన్‌గా నిలిచిందని తెలిపారు.కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు రూ.200 కోట్లు కేటాయించనున్నట్లు, కొరియా సంస్థ రూ.1100 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు పేర్కొన్నారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి రాష్ట్రం భూసేకరణ త్వరగా పూర్తి చేస్తే పనిచేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.కాజీపేట రైలు మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ వచ్చే ఏడాదిలో పూర్తి కానుందని తెలిపారు. వరంగల్ కోట భూభాగంలో జరుగుతున్న అక్రమాలపై సీఎం, సీఎస్‌కు లేఖ రాయనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లు 123 కేంద్రాల ద్వారా సాగుతున్నాయని, తేమ 12% ఉన్నా సీసీఐ కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా ఇచ్చారు. వరంగల్%–%మంచిర్యాల, కరీంనగర్%–%వరంగల్ హైవేలు, రింగ్ రోడ్ పనులు వేగవంతం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, కార్పొరేటర్లు గుజ్జుల వసంత, చాడ స్వాతి, రావుల కోమల, డిఆర్‌ఓ విజయలక్ష్మి, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, బల్దియా ఎస్‌ఈ సత్యనారాయణ, మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేష్, కొండేటి శ్రీధర్, ధర్మారావు, వన్నాల శ్రీరాములు, ఆర్కియాలజీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్

**- స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ మొండిచేయి**

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**



**పర్వతగిరి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి):**
గ్రామ పంచాయతీల్లో జరిగే ప్రతి అభివృద్ధి పనికి కేంద్రమే నిధులు ఇస్తోందనేది సత్యం. కాబట్టి బిజెపికి ఓటేస్తేనే గ్రామాలకు మరిన్ని నిధులు, మరింత అభివృద్ధి సాధ్యమని గంట రవికుమార్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షులు చీమల బిక్షపతి ఆధ్వర్యంలో మండలంలోని చింతనెక్కొండ, ఏబీ తండా, బట్టుతండ గ్రామాల్లో సర్పంచ్, వార్డు మెంబర్లుగా నామినేషన్లు దాఖలు చేయించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. అధికారంలోకి రావడానికి ముందు కాంగ్రెస్ ఇచ్చిన అనేక హామీలను నెరవేర్చడంలో విఫలమైందని జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మండి పడ్డారు. మహిళలకు 2500 రూపాయల పింఛన్లు, రైతు రుణమాఫీ, ఉచిత యూరియా సరఫరా వంటి కీలక వాగ్దానాలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మార్గనిర్దేశనం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్, బిజెపి జిల్లా నాయకులు కుడికాల శ్రీధర్, పిచ్చిరెడ్డి బత్తిని దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తన చట్టం2025 ముసాయిదా పై సదస్సులో ఉద్రిక్తత

**అధికారులు రైతుల మధ్య వాగ్వాదం**

**టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్**

**ఎల్కతుర్తి నవంబర్ 29 (ప్రజా జ్యోతి) :**
విత్తన చట్టం 2025 ముసాయిదా పై రైతుల అభిప్రాయాలను స్వీకరించేందుకు హనుమకొండ జిల్లా భీమారం రైతు వేదికలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఉద్రిక్తత నెలకొంది. సమావేశానికి వచ్చిన రైతులకు ముసాయిదా చట్టం కాపీలు ఇవ్వాలని ముందుగా ప్రకటించినప్పటికీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు కేవలం నాలుగు మాత్రమే ప్రింట్ తీసి వాటిని తమ సిబ్బందికే అందించారు. రైతులకు పేపర్ కాపీలు ఇవ్వకుండా కేవలం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను కొనసాగించడంతో రైతుల అసంతృప్తి వ్యక్తం అయింది. వివరాల్లోకి వెళితే ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగే భాస్కర్ ప్రశ్నిస్తూ. రైతులకు ముసాయిదా చట్టం కాపీలు ఇవ్వకపోతే వారు ఎలా అభిప్రాయాలు చెబుతారు..? ఎప్పుడు ఇస్తారు..? అని డిమాండ్ చేశారు. ప్రశ్నలకు రైతుల మద్దతు లభించగా అధికారులు తరువాత ఇస్తామంటూ నిర్లక్ష్యంగా స్పందించినట్లు వెల్లడయింది అంతేకాక, ప్రశ్నించిన రైతులను వ్యవసాయ శాఖ అధికారుల్లో ఒకరైన శ్రీనివాస్ బెదిరించినట్లు రైతులు ఆరోపించారు. రైతుల అభిప్రాయాలు స్వీకరించడానికి మీటింగ్ పెట్టారా..? లేక అధికారుల ఇష్టం ఉన్నది రాసుకునేందుకా అంటూ హింగే భాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ వెంటనే విచారణ జరిపి చట్టపరమైన తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు.



# నామినేషన్ స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

**- పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలి- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**పర్వతగిరి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి):** గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని పర్వతగిరి మండలంలోని పలు గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తనిఖీ చేశారు. మండలంలోని ఏనుగల్లు, చింత నెక్కొండ, చౌటుపల్లి, సోమారం, వడ్లకొండ గ్రామ పంచాయతీలలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాలో మొదటి దశలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ నేటితో ముగిస్తున్నందున నామినేషన్ స్వీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. నామినేషన్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ ద్వారా అందిస్తున్న వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సొంత నిర్ణయాలను అమలు చేయకూడదని అన్నారు. విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయ పరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.



ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ తెరిచి, ఆ అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల అవసరాల నిమిత్తం కొత్త బ్యాంకు అకౌంట్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఆయా బ్యాంకులు వెంటనే అకౌంట్ ఓపెన్ చేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ కల్పన, తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపిఓ శేషు పర్వతగిరి సి ఐ రాజగోపాల్, ఎస్ ఐ ప్రవీణ్ ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేగొండలో బిఆర్ఎస్ అభ్యర్థి వజ్ర-బిక్షపతి నామినేషన్

**ప్రజాజ్యోతి రేగొండ నవంబర్ 29:** రేగొండ గ్రామ సర్పంచ్ పదవికి బిఆర్ఎస్ పార్టీ తరపున అభ్యర్థిగా నిలుస్తున్న శ్రీమతి కోలెపాక వజ్ర-బిక్షపతి ఈరోజు ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు.నామినేషన్ కార్యక్రమం సందర్భంగా పార్టీ కార్యకర్తలు,నాయకులు పెద్ద ఎత్తున హాజరై తమ మద్దతును ప్రకటించారు.అభ్యర్థితో కలిసి రేగొండ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోగుల చంద్రకర్, గుర్రల సుమన్ రెడ్డి,ఏనుగు లింగారెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, మూలముల్లా విజేందర్ రెడ్డి,పత్తి బుచ్చిరెడ్డి, బండ బుచ్చిరెడ్డి,గంగుల రాజు, గజ్జెల సురేష్,గజ్జెల నరేష్ తదితరులు పాల్గొన్నారు.అలాగే బిఆర్ఎస్ యూత్ నాయకులు మాడగాని నరేష్, తడకా శ్రీకాంత్, గజ్జెల రామకృష్ణ భారీ సంఖ్యలో కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరై వజ్ర-బిక్షపతికి





అభినందనలు తెలిపారు.గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం సమర్పణ భావంతో పని చేస్తానని అభ్యర్థి ఈ సందర్భం గా తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయం అవుతుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**ముఖ్యఅతిథి మాజీ ఎమ్మెల్యే పెద్ది**

**నర్సంపేట నవంబర్ 29 (ప్రజా జ్యోతి):** సర్పంచ్ ఎన్నికలలో భాగంగా నర్సంపేట రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం వాసవి కళ్యాణ మండపం లో నిర్వహించగా సమావేశా నికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి పనులను రద్దుచేసినా కాంగ్రెస్ పార్టీకి రానున్నా ఎన్నికలలో ప్రజలు బుద్ధిచెప్పాలి.శాసనసభ్యుడిగా నేను తెచ్చిన నిధులానే ముఖ్యమంత్రి రేపు నర్సంపేటలో శంకుస్థాపనలు,భూమి పూజలు చేయబోతున్నాడు 183 కోట్లతో నర్సంపేటలో మెడికల్ కళాశాలను మాజీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు తో శంకుస్థాపనచేయించానుజిల్లాహాస్పిటల్ పూర్తిచేశాను,కళాశాలను నడిపించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది.ప్రభుత్వ హాస్పిటల్ పైన,మెడికల్ కళాశాల పైన పేపర్లో ప్రతిరోజూ వార్తలు వస్తున్నవి,పట్టించుకునే నాధుడే లేడు పట్టణ అభివృద్ధికి సరిపడ కోట్ల రూపాయల నిధులు నిల్వ ఉన్నవి రెండు సంవత్సరాలుగాఅభివృద్ధినినిర్లక్ష్యంచేశారు.తండాలను,పల్లెలను,గ్రామాలను అభివృద్ధి చేసిన బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి..రెండు సంవత్సరాలుగా గ్రామాలను,పట్టణాలను విధ్వంసం చేస్తున్నా కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీలు 420 హామీలతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసంచేసి అసెంబ్లీ ఎన్నికలలో గెలిచింది...నర్సంపేటలో మరోసారి అబివృద్ధి పేరుతో మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ కుట్ర



చేస్తున్నది ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను .నియోజక వర్గం అభివృద్ధికి నేను తెచ్చిన నిధులను ఖర్చుచేయలేని అసమర్ధులు కాంగ్రెస్ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ పార్టీకి ఎజెండా లేదు.గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను అసమర్ధ పాలనను ప్రజలకు వివరించి ఓట్లు అడగాలి..కెసిఆర్ పాలనాలో గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలి మండల పార్టీ నాయకులు గ్రామాల నాయకత్వాన్ని సమన్వయం చేసి అత్యధిక గ్రామాలలో విజయాన్ని సాధించాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇంచార్జి,మండల ఎన్నికల కన్వీనర్,మండల కార్యదర్శి,మాజీ ఎంపీపీ,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు,క్లస్టర్ బాధ్యులు,మండల పార్టీ నాయకులు,మాజీ సర్పంచ్లు,ఎంపిటిసిలు, అన్ని గ్రామాల అధ్యక్షులు,అనుబంధ సంఘాలనాయకులు,యూత్నాయకులు,పార్టీనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు .

# బిజెపి లో చేరిన మాజీ సర్పంచ్ ముస్కు నిర్మల



**పాలకుర్తి నవంబర్ 29/ ప్రజా జ్యోతి /** కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఈరవెన్ను గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ ముస్కు నిర్మల,శతాపురం దుబ్బ తండ గుగులోతు రవీందర్ కాంగ్రెస్ నాయకులు శనివారం బిజెపి మండల అధ్యక్షులు మారం రవికుమార్ అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు చౌడ రమేష్, జిల్లా నాయకులు దొంగరి మహేందర్ రాష్ట్ర నాయకులు దేశమంత్, కేవిఎల్ఎన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరడంజరిగినది. వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం చేసే దిశగా పనిచేయాలని,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి, దేశ అభివృద్ధికి పనిచేస్తుందని ప్రజలుగమనిస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలో వార్డు,సర్పంచ్ లుగా పోటీ చేసి గెలుపొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, కాసోజు సమ్మయ్య చారి, తాజా మాజీ ఎంపీటీసీ కొడిశాల యాదగిరి,మాజీఎంపీటీసీఅనుములఎల్లయ్య,సుధాకర్,ఉప్పలయ్య,పోషయ్య , తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు సిరకొండ పరమార్శ

**టేకుమట్ల నవంబర్ 29 ప్రజాజ్యోతి న్యూస్ :**టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన



ఉద్యమకారుడు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మామిండ్ల ఎల్లస్వామిగౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలై చికిత్స పొంది ఇంటికి రాగా శనివారం ఎమ్మెల్సీ,శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనచారి పరమార్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అలాగే మచ్చ కొమురయ్య ఇటీవల మృతిచెందగా మృతుడి చిత్ర పటానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరమార్శించారు. అనంతరం రాబోయే గ్రామ పంచాయితీ ఎన్నిల్లో కేసీఆర్ చేసిన అభివృద్ధిని,కాంగ్రెస్ చేస్తున్నఅసమర్ధపాలనను ప్రజలకు వివరించి అధిక స్థానాల్లో సర్పంచ్,వార్డు సభ్యులు గెలవాలని పలు గ్రామాల బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులకుసూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మికశాఖ మండల అధ్యక్షుడు డాక్టర్నేరేళ్ల రామకృష్ణగౌడ్, మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యాక్షుడు బొడ్డు సదానందం,టౌన్ అధ్యక్షుడు నిమ్మల స్వామి,సీనియర్ నాయకుడు ఆకొజు వర్ధాచారి,ఓరుగంటి సదాకర్,పొన్నం చంద్రయ్య,తోట సాగర్, ఆనవేన రమేష్,మాట్ల శ్రీను,సముద్రాల మొండయ్య,బందెల శ్రీను,మచ్చ శ్రీకాంత్, రామస్వామి,బొజ్జపల్లి తిరుపతి,నేరేళ్ళ చరణ్,అభిరాజు, మల్లిఖార్జున్,మచ రాజయ్య, రాజకొయురయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల క్లస్టర్

**గ్రామలలో నామినేషన్ సరళిని పరిశీలించిన వెస్ట్ జోన్ డిసిపి**

**రాయపర్తి నవంబర్ 29 ప్రజా జ్యోతి :**వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని 13 ఎన్నికల క్లస్టర్ గ్రామాలలో దాఖలు




అవుతున్న నామినేషన్ల సరళిని శనివారం వెస్ట్ జోన్ డిసిపీ పరిశీలించారు. ప్రశాంతమైన వాతావరణంలో నామినేషన్ నిర్వహణ జరుగుతుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించే ల చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన వెంట వర్ధన్నపేట ఏసిపి అంబటి నరసయ్య, సిఐ పాలకుర్తి ఎస్ఐ రాయపర్తి రాజేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రిసైడింగ్ అధికారులకు ఒకరోజు ఎన్నికల శిక్షణ

**-ఎంపిడిఓ వెధవతి**

**పాలకుర్తి నవంబర్ 29/ ప్రజా జ్యోతి/**
గ్రామపంచాయతీ ఎన్నికలనిర్వహణకు ప్రిసైడింగ్ అధికారుల ఒక రోజు శిక్షణ ఎంపీడీవో వేదవతి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వేదవతి మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు క్రమశిక్షణతో విధిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఎన్నికలను సజావుగా జరపాలని తెలిపారు. మండలంలో 52845 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించు కొంటారని ఎన్నికలు మూడవ విడత గాఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 38 పోలింగ్ కేంద్రాలలో 336 పోలింగ్ స్టేషన్లను ఎంపిక చేయడ మైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ



శ్రీనాథ్ రెడ్డి, సూపరింటెంట్ రవీందర్, మాస్టర్ ట్రైనర్స్, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ కలెక్టరేట్ నవంబర్ 29(ప్రజా జ్యోతి):**
జిల్లాలో గ్రామ పంచాయతీ రెండవ విడత నామినేషన్ల స్వీకరణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం తెలిపారు.ఇప్పటికే మొదటి విడతలో వరంగల్ రెవెన్యూ డివిజన్ లోని మూడు మండలాల్లోని 91 గ్రామ పంచాయతీ లు, 800 వార్డ్ సభ్యుల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల షెడ్యూల్ ను అనుసరిస్తూ శనివారం సాయంత్రం నాటితో సజావుగా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఈ నెల 30 నుండి డిసెంబర్ 02వ తేదీ వరకు రెండవ విడతలో నర్సంపేట రెవెన్యూ డివిజన్ లోని దుగ్గొండి, నల్లబెల్లి మండలాల్లో, వరంగల్ రెవెన్యూ డివిజన్ లోని సంగె%శ%, గీసుగొండ మండలాల పరిధిలోని 117 సర్పంచ్ స్థానాలకు, 1008 వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో నామ పత్రాలు దాఖలు చేయ వచ్చని, డిసెంబర్ 02



చివరి తేదీ అని కలెక్టర్ సూచించారు. అన్ని కేంద్రాలలో హెల్ప్ డెస్క్ లు అందుబాటులో ఉంచామని అన్నారు. ఎన్నికల నియమావళిని విధిగా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని వర్గాల వారు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద కోరారు.

# ధాన్యాన్ని మేస్తున్న పందులు, రైతన్నలకు నిద్రలేని రాత్రులు



**నెక్కొండ నవంబర్ 29 (ప్రజా జ్యోతి):**
నెక్కొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో భద్రతా లోపం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకువస్తే, దాన్ని కాపాడుకోవడానికి అన్నదాతలు తెల్లవార్లు జాగారం చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. మార్కెట్ యార్డు చుట్టూ ఉన్న గోడ కూలిపోవడం, సరైన భద్రత లేకపోవడం వల్ల పందులు, ఇతర జంతువులు లోపలికి చొరబడి రైతులు పోసిన ధాన్యాన్ని మేస్తున్నాయి.**కూలిన ప్రహరీ.. పెరిగిన ప్రమాదం:**మార్కెట్ యార్డుకు రక్షణగా ఉండాల్సిన ప్రహరీ గోడ చాలా కాలంగా కూలిపోయి ఉంది. దీంతో పందులు, పశువులు సులభంగా లోపలికి వస్తున్నాయి. రైతులు బస్తాలు, రాశులుగా పోసిన ధాన్యాన్ని ధ్వంసం చేస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా మారుతోంది. తమ ధాన్యం పాడుకాకుండా కాపాడుకోవడానికి రైతులు చిన్నపాటి షెడ్ల కింద, బహిరంగ ప్రదేశాల్లోనే దుప్పట్లు పరుచుకుని పడుకోవాల్సిన పరిస్థితి.“కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి ఇక్కడికి తీసుకొస్తే, రాత్రిపూట దొంగల భయం కంటే పందుల భయమే ఎక్కువగా ఉంది. ధాన్యం పాడైపోతుంటే చూస్తూ ఊరుకోలేక రాత్రంతా మేల్కొని కాపలా కాస్తున్నాం. మార్కెట్ అధికారులు కనీసం గోడను కూడా బాగు చేయించకపోవడం దారుణం” అని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.**వెంటనే చర్యలు తీసుకోవాలి:** మార్కెట్ యార్డులో ధాన్యాన్ని నిల్వ ఉంచడానికి సరిపడా భద్రతా ఏర్పాట్లు లేవు. కూలిన ప్రహరీ గోడను యుద్ధ ప్రాతిపదికన పునర్నిర్మించాలని, జంతువులు లోపలికి రాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించి, ధాన్యానికి తగిన భద్రత, చుట్టూ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వారు కోరుతున్నారు. ఎక్కడైతే రైతులకు భరోసా దొరకాల్సో, అక్కడే వారికి నిద్రలేని రాత్రులు గడపాల్సి వస్తోంది. ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని, సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామని రైతులు హెచ్చరించారు.

# కిషన్ రెడ్డికి వినతిపత్రం అందించిన ప్రదీప్ రావు



**వరంగల్ సిటీ, నవంబర్ 29(ప్రజాజ్యోతి):**
కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి వరంగల్ పర్యటనలో భాగంగా శనివారం ఉదయం వరంగల్ రైల్వే స్టేషన్ కు వందే భారత్ రైలులో చేరుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు కిషన్ రెడ్డికి పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం కేంద్రమంత్రితో కలిసి రైల్వే స్టేషన్లో వివిధ విభాగాలను సందర్శించి, అభివృద్ధి పనుల పురోగతి, ప్రజలకు అందుతున్న సేవలపై చర్చించారు. అనంతరం రైల్వే స్టేషన్ లో ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆటో యూనియన్ నాయకులతో కలిసి ప్రదీప్ రావు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్టేషన్ లో ఆటో స్టాండ్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ప్రదీప్ రావు వెంట బిజెపి జిల్లా కమిటీ నాయకులు కర్నే రవీందర్ ఉన్నారు.

# నల్లబెల్లి నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన

**నర్సంపేట ఆర్డీవో పి. ఉమారాణి**

**నల్లబెల్లి/నవంబర్ 29( ప్రజా జ్యోతి):**
గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను దృష్టిలో ఉంచుకొని



నర్సంపేట ఆర్డీవో పి. ఉమారాణి శనివారం నల్లబెల్లి గ్రామపంచాయతీ కా ర్యా ల య ా న్ని సందర్శించారు. నామినేషన్ స్వీకరణకు సంబంధించిన ఏర్పాట్లు, అవసరమైన రికార్డులు, సిబ్బంది బాధ్యతల పంపిణీపై ఆమె తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడీవో శుభ నివాస్ లను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు.రేపటి నుండి నామినేషన్లు స్వీకరించనున్న తొమ్మిది క్లస్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సక్రమమైన ఏర్పాట్లు ఉండేలా సంబంధిత అధికారులకు ఆర్డీవో ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. నామినేషన్ కేంద్రంలో భద్రత, పారదర్శకత, సౌకర్యాల పరంగా చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో, ఎన్నికల ప్రక్రియ ఎటువంటి అంతరాయం లేకుండా నిర్వహించేందుకు అధికారులకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీ ఓ పసరగొండ రవి.పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీపై మక్కువతో బీఆర్ఎస్ ఎంపీటీసీ సభ్యుల చేరిక

**చిట్యాల( ప్రజా జ్యోతి) నవంబర్29:** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పరిపాలనలో సంక్షేమ పథకాలతో అభివృద్ధిపై మక్కువతో టిఆర్ఎస్ నుండి ఎంపిటిసి సభ్యుల చేరికలు శనివారం సాయంత్రం ఎమ్మెల్యే



క్యాంప్ కార్యాలయంలో చిట్యాల ఎంపీటీసీ -1 సభ్యులు కట్కూరి పద్మ - నరేందర్ బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలవుతున్న తీరు ప్రజాపాలన ప్రభుత్వంకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీతో ఎన్నో కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ చేరిక కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# "సర్దార్‌ఏ150 యూనిటీ మార్చ్" లో పాల్గొన్న ఏవివి కళాశాల విద్యార్థులు

**వరంగల్ సిటీ, నవంబర్ 29(ప్రజాజ్యోతి):** నగరంలోని ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులు సర్దార్ ఏ150 "ఐక్యత ర్యాలీ"లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశ ప్రభుత్వ ఆదేశానుసారం వరంగల్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మై భారత్ మరియు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన ఐక్యత ర్యాలీ లో ఏవివి కళాశాల నుండి 30 మంది విద్యార్థులు సర్దార్ వల్లభాయ్ కటౌట్ ను పట్టుకొని వినూత్నంగా అందర్నీ ఆకర్షించే విధంగా పాల్గొన్నారు. వీరిని గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ రామ్ నర్సింహారెడ్డి, డాక్టర్ శ్రీధర్ సుమన్ డిఐఈఓ



వరంగల్, ఎన్ వై కే డి డి అన్వేష్, ఇతర ప్రముఖులు ఏవివి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజ్ఞాన్, సీనియర్ వాలంటీర్లు శివరాజ్, సాత్విక్, దేవిశ్రీప్రసాద్, సాయి హర్షిత్, సిద్దు ,దస్తగిరి, నవ్య శ్రీ ,మిన్ను, మన్మిత తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ హై స్కూల్లో విద్యార్థులకు చట్టాలపై అవగాహన




**వరంగల్ సిటీ, నవంబర్ 29(ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశాయిపేటలో గల లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాల క్రిమినల్ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ శేర్ల అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఏజె మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేశ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల్లోని 6 నుండి 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. సైబర్ క్రైమ్, ఆంటీ డ్రగ్స్ మరియు పోక్సో చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిన్న పిల్లలపై జరిగే అత్యాచారాలు వారికి పడే శిక్షల గురించి పోక్సో చట్టం పనిచేస్తుందన్నారు. చిన్నపిల్లలను వక్రమార్గంలో చూడడం, లైంగికంగా దాడి చేయడం, ఇలాంటి నేరాలను ప్రోత్సహించినా, చిన్న పిల్లల నగ్న చిత్రాలు చిత్రీకరించిన ఇంటర్నెట్లో చూసిన అలాంటి నేరాలకు ఐదు సంవత్సరాల నుండి జీవిత కాలం జైలు శిక్ష పడే అవకాశం ఉంటుంది. దీనికి సంబంధించిన బాధితులు ఎవరైనా ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లో కానీ, జువైనల్ కోర్టులో అయిన ఫిర్యాదు చేయవచ్చన్నారు. అపరిచిత వ్యక్తుల నుండి కాల్ వచ్చి డబ్బులు పోయినట్లయితే 1930 కి కాల్ చేయాలని అన్నారు. మీ చుట్టూ పరిసర ప్రాంతాలలో ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నట్లయితే 100 కి కాల్ చేసి సమాజాన్ని కాపాడాలని విద్యార్థులను సూచించారు. అలాగే విద్యార్థులు అడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానాలు కూడా ఇచ్చారు. పాఠశాల ప్రిన్సిపల్ ప్రముఖ న్యాయవాది, సామాజికవేత్త శేర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్, యాంటీ డ్రగ్స్, పోక్సో చట్టం, గురించి వివరించారు. విద్యార్థులు తమ భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని, ఉన్నత చదువులు చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శేర్ల రజిని మరియు ఉపాధ్యాయులు సాయి కృష్ణ, సాలెహా, కల్పన, ప్రవీణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి అస్మితా లీగ్ అథ్లెటిక్స్ పోటీలలో మూడు పథకాలు సాధించిన మొండ్రాయి హై స్కూల్ విద్యార్థిని గౌతమి

**కొడకండ్ల, నవంబర్ 29 (ప్రజాజ్యోతి) :** జిల్లా స్థాయి అస్మితా లీగ్ అథ్లెటిక్స్ పోటీలలో మొండ్రాయి హైస్కూల్ కు చెందిన పదవ తరగతి విద్యార్థిని ఎస్. గౌతమి మూడు పథకాలు సాధించింది. క్షేత్రస్థాయిలో అథ్లెటిక్స్ లో ఉత్తమ బాలికలను గుర్తించడం కోసం శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఖేల్ ఇండియా ఆధ్వర్యంలో సంయుక్తంగా జనగామ జిల్లా స్థాయి అస్మితా లీగ్ అథ్లెటిక్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో కొడకండ్ల మండలంలోని మొండ్రాయి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎస్. గౌతమి హై జంపులో గోల్డ్ మెడల్, లాంగ్ జంప్ విభాగంలో సిల్వర్ మెడల్, 600 మీటర్ల రన్నింగ్ విభాగంలో బ్రాంజ్ మెడల్, మొత్తం మూడు పథకాలు సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్ రెడ్డి అభినందన



కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిని,విద్యార్థినిప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయుడు బండారిసైదులనుఅభినందించారు. సీనియర్ ఉపాధ్యాయుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఆటల యొక్క ప్రాముఖ్యత, గురించి వివరించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు సైదులు మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ గేమ్స్ కాకుండా ఫిజికల్ ఎక్సర్సైజులు, ఫిజికల్ గేమ్ లలో పాల్గొంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినిని,వ్యాయామఉపాధ్యాయుడుసైదులునిఅభినందించారు.

# ఘనంగా దీక్ష దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించిన

## బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు



**నల్లబెల్లి/నవంబర్ 29( ప్రజా జ్యోతి):** నల్లబెల్లి మండలం గోవిందాపురం గ్రామంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో శనివారం దీక్ష దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక సమస్యలు, ప్రజల అభ్యున్నతి, ప్రభుత్వంపై విభిన్న అంశాలపై పార్టీ తన ఆవేదన వ్యక్తం చేస్తూ చేపట్టిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాని ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందనే సందేశాన్ని ఈ సందర్భంగా వెల్లడించారు.ఈ కార్యక్రమంలో చెట్టుపెల్లి మురళీధర్, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ సర్పంచ్ కరివేదుల వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ దేవ్ సింగ్ తదితర నాయకులు పాల్గొన్నారు.అలాగే గ్రామ పార్టీ అధ్యక్షులు మొతిలాల్, మంజిలాల్, నాయకులు సురేష్, సంపత్ రావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామంలో పార్టీ శ్రేణులు ఐక్యంగా నిలిచిపోయే విధంగా దీక్ష దివాస్ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది.

# ఉద్యమకారుల ఆధ్వర్యంలో 'దీక్షా దివాస్'



**వరంగల్ సిటీ, నవంబర్ 29(ప్రజాజ్యోతి):** నగరంలోని వర్ధన్నపేట నియోజకవర్గం 43వ డివిజన్ పరిధి నాయుడు పంపు జంక్షన్ లో శనివారం 'దీక్షా దివస్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ వైస్ ఎంపీపీ మోహన్ పోలేపల్లి రామ్మూర్తి, ఉద్యమకారులు భూంపెల్లి జయశంకర్ పాల్గొని మాట్లాడుతూ దీక్షా దివాస్ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన చారిత్రక రోజు అని అన్నారు. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అంటూ నవంబర్ 29, 2009లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమనేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు అని అన్నారు. కార్యక్రమంలో యాడాల జగపతి, కలకోట్ల క్రాంతి, తేలు రాకేష్, వంగపురి సదానందం, జోరిక సదానందం, ఉసిల్ల కిరణ్, వడ్డేపల్లి వంశీ, మేకల సూరన్న, నల్లవారి రమేష్, బుస వెంకన్న, నరసన్న, హనుమాన్ రెడ్డి, గంపలపెల్లి గోవర్ధన్, వీరస్వామి, వస్కుల ప్రసాద్, రామిండ్ల నాగరాజు, మేకల సాగర్, యాడాల ప్రభాకర్, వర్కుటి రాకేష్, కంకణాల సురేష్, ముడుసు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన

## ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు

**భీమదేవరపల్లి: నవంబర్ 29 , (ప్రజా జ్యోతి ):** గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడతలో ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల్లోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు కె.శివకుమార్ నాయుడు శనివారం సందర్శించారు.



# దీక్ష దివస్ పండ్ల పంపిణీ చేసిన బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, నవంబర్ 29:** శనివారం రోజు కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అకుంఠిత దీక్షతో 2009 నవంబర్ 29న ఆమారాహరణ నిరాహార దీక్షను ప్రారంభించి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్ ది అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గండ్ర జ్యోతి అన్నారు.ఈ సందర్భంగా 100పడకల ఆసుపత్రిలో రోగులకు బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కటకం జనార్దన్, మాజీ గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్ గారు, పురపాలక సంఘం మాజీ చైర్మన్



సెగ్గం వెంకటరాణి, వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి గారు పాల్గొన్నారు.

# విత్తనాల ప్రమాణాలకు ప్రభుత్వ నిర్ణయం



ములుగు జిల్లా కన్నాయిగూడెం లో నూతన విత్తన చట్టం 2025 పై రైతులకు మరియు విత్తన డీలర్లకు అవగాహన కల్పించడం జరిగింది, అంతేకాకుండా కొత్త చట్టం లో చేయవలసిన మార్పుల గురించి రైతుల మరియు డీలర్ల నుండి అభిప్రాయాలను కూడా సేకరించడం జరిగింది, అంతేకాకుండా కొత్త చట్టం లో తెస్తున్న మంచి మార్పులను చెయ్యవలసిన అంశాలను మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ వివరించారు అవి విత్తనం పై హక్కుకు గుర్తింపు, విత్తనాలను రైతులకు అమ్మవచ్చు. అన్ని రకాల విత్తనాల రిజిస్ట్రేషన్ తప్పనిసరి. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే విత్తనాల రిజిస్టర్ లో నమోదు అయిన విత్తనాలను విక్రయించాలి. విత్తనాల ప్రమాణాలను ప్రభుత్వం నిర్ణయిస్తుంది.ఆ ప్రమాణాలను పాటించిన విత్తనాలనే లైసెన్సు పొందిన వారే అమ్మాలి.విత్తనాల ప్యాకెట్ పై క్యూఆర్ కోడ్, ధర, నాణ్యతా తప్పకుండా పేర్కొనాలి.నకిలీ విత్తనాలు,విత్తనాలు అమ్మిన వారిపై చట్ట రిత్య చర్యలు తీసుకోబడును.నిర్దేశించిన నియమాలు పాటించకున్నా పది వేల నుండి మూడు లక్షల రూపాయల జరిమానా మరియు మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించవచ్చు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి కళ్యాణి, మండల డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

# జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో 'అభ్యాస' కు ద్వితీయ బహుమతి

**వరంగల్ సిటీ, నవంబర్ 29(ప్రజాజ్యోతి):** పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా స్థాయి ఇన్స్పైర్ మరియు బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025 ను నగరంలోని తాళ్ళ పద్మావతి కళాశాలలో నిర్వహిస్తున్నారు. ఈ ప్రదర్శనలో శనివారం జూనియర్ విభాగంలో నగరంలోని రంగశాయిపేట గణేష్ నగర్ కు చెందిన అభ్యాస స్కూల్ విద్యార్థిని ద్వితీయ స్థానం పొందింది. బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో ఆల్టర్ నేటివ్ టు ప్లాస్టిక్ అంశంలో హిభ ఇరం అనే విద్యార్థిని పాల్గొని జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి అధికారుల ప్రశంసలు పొందింది. జిల్లా విద్యాశాఖాధికారి చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. గైడ్ టీచర్ గా కేలోతు ప్రియాంక వ్యవహరించారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారి విజ్ఞానానికి తగినట్లు విద్య అందించాలని ప్రయత్నం చేయడమే అభ్యాస స్కూల్ లక్ష్యమని పాఠశాల డైరెక్టర్ సార్ మీర్జా




అఖిల్ ఉల్లా బెగ్ తెలుపుతూ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థినిని, గైడ్ టీచర్ ను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని హిభ ను ప్రిన్సిపాల్ మండల శిరీష, వైస్ ప్రిన్సిపాల్ రేహమత్ మేడం, స్కూల్ ఇంచార్జీ కోల రాము, ప్రణయ్ మరియు సంతోష్ లు అభినందించారు.

# చంద్రు తండ,రామోజీ కుమ్మరి గూడెం తండా లు ఏకగ్రీవం

## గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం ప్రజాస్వామ్యానికి చిరునామా

### ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట నవంబర్ 29, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండల పరిధిలోని చంద్రు తండ సర్పంచ్ అభ్యర్థి భూక్యా నీల %-% రవి, అలాగే రామోజీ కుమ్మరి గూడెం తండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్యా సుశీల %-% శంకర్ గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థులు శనివారం ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజుని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ,గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా కావడం అనేది ఐక్యతకు, ప్రజల నమ్మకానికి నిదర్శనం. చంద్రు తండ, రామోజీ కుమ్మరి గూడెం తండా గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం నా పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది.ప్రాథమిక మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి పనుల కోసం నా ఎస్ డి ఎఫ్ నిధుల నుండి రూ.10 లక్షలు మంజూరు చేస్తానని ఈ



సందర్భంగా హామీ ఇస్తున్నాను. అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు పనిచేయాలి అని తెలిపారు.అనంతరం సర్పంచ్ అభ్యర్థులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు.

# స్థానికంగానే అభ్యర్థుల ఎంపిక

**స్పష్టం చేసిన ఎమ్మెల్యే దొంతి**

**పంచాయతీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే వ్యాఖ్యలు**




**ఖానాపూర్/నవంబర్ 29 (ప్రజా జ్యోతి):** ఖానాపురం మండలంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల అభ్యర్థుల ఎంపికను గ్రామ పెద్దలు,స్థానిక నాయకులు కలిసి చర్చించి ఖరారు చేయాలని సూచించారు. అభ్యర్థిత్వానికి పోటీపడే వారికి,గ్రామాభివృద్ధిపైవారికున్నసామర్థ్యం,ప్రజలఆశీస్సులు,రిజర్వేషన్లను పరిగణలోకి తీసుకుని ఉత్తమ అభ్యర్థిని సర్పంచ్‌గా ఖరారు చేయాలని తెలిపారు. డిసెంబర్ 5న నర్సంపేటకు సీఎం రేవంత్ రెడ్డి వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ పర్యటనను కాంగ్రెస్ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు. గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయం కొరకు మండలాల వారీగా ఇంచార్జీలను నియమించామని, అందరూ సమిష్టిగా ఉండి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్ల జగన్మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, మండలం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ముస్తఫా, నాయకులు సాగర్ రావు తదితరులున్నారు.

# నేటి నుంచి క్లస్టర్ల వారీగా నామినేషన్లు

**బచ్చన్నపేట మండల ఎన్నికల అధికారి మమతా బాయ్**

**బచ్చన్నపేట, నవంబర్ 29 (ప్రజాజ్యోతి) :** స్థానిక సర్పంచి ఎలక్షన్లలో



రెండవ విడత వచ్చేనెల 14వ తారీఖున జరగబోయే ఎన్నికల్లో భాగంగా బచ్చన్నపేట మండలంలోని 26 గ్రామ పంచాయతీలకు గాను ఐదు క్లస్టర్లుగా విభజించడం జరిగిందని బచ్చన్నపేట మండల ఎన్నికల అధికారి మమతా బాయ్ తెలిపారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ మొదటి క్లస్టర్ గా పోచన్నపేట పరిధిలో పోచన్నపేట, నారాయణపురం, చిన్నరామచర్ల, నక్కవానిగూడెం, గోపాల్ నగర్, రెండవ క్లస్టర్ కొన్నె పరిధిలో కొన్నె, లింగంపల్లి, ఇటుకలపల్లి, రామచంద్రపురం, దబగుంటపల్లి. మూడవ క్లస్టర్ పడమటి కేశపూర్ పరిధిలో పడమటి కేశవాపూర్, నాగిరెడ్డిపల్లి, గంగాపూర్, మన్సాన్పల్లి, సాల్వాపూర్ నాల్గవ క్లస్టర్ బచ్చన్నపేట పరిధిలో బచ్చన్నపేట, ఆలిపూర్, కట్కూర్, వివిఎస్ఆర్ నగర్, తమ్మడపల్లి. ఐదవ క్లస్టర్ కొడవటూర్ పరిధిలో కొడవటూర్, కేసిరెడ్డిపల్లి, బోన కొల్లూరు, బండ నాగారం, లక్ష్మాపూర్, బసిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన సర్పంచి అభ్యర్థులు ఈనెల 30, డిసెంబరు 01, 02 తారీకులలో నామినేషన్ దాఖలు చేయాలని ఆమె తెలిపారు.

# 'డాక్టరేట్' పొందిన అడుప చంద్రమౌళి

**వరంగల్‌సిటీ,నవంబర్29(ప్రజాజ్యోతి):** వరంగల్‌నగరంరంగశాయిపేట



కు చెందిన అడుప చంద్రమౌళి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో డాక్టరేట్ పొందారు. సత్యభామ యూనివర్సిటీ, చెన్నై లో "ఎన్ హ్యాన్స్ ట్రక్కింగ్ ఆఫ్ ద మాక్సిమం పవర్ ఫ్రమ్ రెన్యువబుల్ ఎనర్జీ ఫ్రేమ్ వర్క్స్" అనే అంశంపై థీసిస్ అందజేశారు. సూపర్ వైజర్ శివ చిదంబరనాథన్ (ప్రొఫెసర్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఈఈఈ) పర్యవేక్షణలో తన థీసిస్ సమర్పించగా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. శనివారం చంద్రమౌళి డాక్టరేట్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా చంద్రమౌళి కుటుంబసభ్యులు, రంగశాయిపేట ప్రాంతానికి చెందిన పలువురు అభినందనలు తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి చేయూత



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్29:**
గణపురం మండల కేంద్రంలోని ఎర్రమ్మ గడ్డ హరిజన కాలనీలోని నిరుపేద కుటుంబానికి చెందిన భైరపాక సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో అకాల మృతి చెందగా వారి కుటుంబానికి ఎర్రమ్మ గడ్డ ఆది జాంబవ యూత్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం వంట నూనె క్యాను అందజేసి కుటుంబాన్ని పరామర్శించారు.

## మాజీ సర్పంచ్ కుటుంబన్ని పరామర్శించిన

**అంబేద్కర్ యువజన సంఘము నాయకులు**




**గణపురం ప్రజాజ్యోతి నవంబర్29:**
గణపురం మండల కేంద్రం లో ఇటీవలే మృతి చెందిన శమంతకమని కి నివాళులర్పించి వారి కుమారులైన జంగిలి వెంకటేశ్వరరావు మాజీ సర్పంచ్ జంగిలి శ్రీనివాసరావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ మండల నాయకులు చిలువేరు ఆలూరి సుధాకర్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

**గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కు 6 నామినేషన్లు**

**నాలుగు, ఐదు వార్డులు ఏకగ్రీవం**

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్29:**
నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులుగా ఆరుగురు నామినేషన్లు దాఖలు చేశారు. శనివారం చివరి రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగింది. సర్పంచ్ అభ్యర్థులుగా కట్కూరి రాధిక శ్రీనివాస్, మోటపోతుల లావణ్య శివ శంకర్ గౌడ్, దుగ్యాల సుమతి దేవేందర్ రావు, షేక్ ఆఫ్రిన్ హాఫీజ్, బొట్ల స్వరూప శ్రీనివాస్, బొల్లం అరుణ భాస్కర్ లు నామినేషన్లను దాఖలు చేయగా మేజర్ గ్రామపంచాయతీ నాలుగు ఐదు వార్డులలో ఒక్కొక్కరు మాత్రమే నామినేషన్ వేయడంతో రెండు వార్డులు ఏకగ్రీవమయ్యాయి. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.




# ముగిసిన మొదటి విడత నామినేషన్ల ఘట్టం

**వాగావతలి గ్రామాల్లో ఆలస్యంగా నామినేషన్ల ప్రక్రియ**

**రాత్రి వరకు కొనసాగిన నామినేషన్ల స్వీకరణ**

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్29:**
గణపురం మండలం మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ మండల వ్యాప్తంగా ముగిసింది.వాగవతలి గ్రామాల్లో నామినేషన్ల ప్రక్రియ ఆలస్యమైంది. కొన్ని గ్రామపంచాయతీలో రాత్రి వరకు కొనసాగింది ఎన్నికల నియమావళి ప్రకారం ఐదు గంటల సమయానికి ముందు నామిషన్ కేంద్రాల్లోకి వచ్చిన సర్పంచ్, వార్డు ల అభ్యర్థులకు నామినేషన్ వేసుకునే అవకాశం ఎన్నికల అధికారులు కల్పించారు. నామినేషన్ల నమోదు ప్రక్రియలో కొంత ఆలస్యం కావడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. చెల్పూర్, గొల్లపల్లి బస్వరాజుపల్లి, పరశురాంపల్లి,వెంకటేశ్వర్ల పల్లి,ధర్మారావుపేట,నగరంపల్లి, అప్పయ్య పల్లి,సీతారాంపురం, కొండాపురం. గ్రామాల్లో ప్రశాంతంగా నామినేషన్ల మొదటి విడత ప్రక్రియ పూర్తయింది. నామినేషన్ల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## గణపురం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా బరిలోకి అఫ్రీన్ హాఫీజ్

**బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నామినేషన్ దాఖలు**

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్29:**
స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో షేక్ అఫ్రీన్ హాఫీజ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై అఫ్రీన్‌కు మద్దతు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని అఫ్రీన్ హాఫీజ్ తెలిపారు. బీఆర్ఎస్ నాయకత్వం అందిస్తున్న సహకారంతో స్వచ్ఛమైన పాలన, శుభ్రత మరియు అభివృద్ధి పథంలో గణపురం గ్రామాన్ని తీసుకువెళ్లడమే ధ్యేయమని ఆమె పేర్కొన్నారు.



## ధర్మారావు పేట సర్పంచ్ బరిలో పలుపార్టీల అభ్యర్థుల నామినేషన్ల దాఖలు

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్29:**
గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గణపురం మండలం ధర్మారావుపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులుగా గండు శ్రీధర్,ఆకుల తిరుపతి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి గా బాపని సాంబయ్య నామినేషన్లను సమర్పించినట్లు తెలిపారు.ఐదవ వార్డ్ అభ్యర్థిగా మాల వరలక్ష్మి నామినేషన్ వేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో రౌతు అశోక్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు జాగ్రత్త వహించాలి

**- అభ్యర్థి వెంట ఇద్దరు బలపరిచే వ్యక్తులు మాత్రమే రావాలి**

**- తహసీల్దార్ గిరిబాబు, ఎంపిడిఓ మూడ్ రాజు, ఎస్సై చల్ల రాజు**




**వెంకటాపూర్ నవంబర్ 29 (ప్రజాజ్యోతి):**
గ్రామపంచాయతీ ఎన్నికలలో నామినేషన్ వేసే అభ్యర్థులు పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు వహించాలని తహసీల్దార్ గిరిబాబు, ఎంపిడిఓ మూడ్ రాజు,ఎస్సై చల్ల రాజులు సూచించారు. నామినేషన్ దాఖలుపై వెంకటాపూర్ తహశీల్దార్ కార్యాలయంలో శనివారం పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నామినేషన్‌తో పాటు ఇద్దరు సాక్షులతో సెల్ఫ్ డిక్లరేషన్ దాఖలు చేయాలని, ఎవరైనా అభ్యర్థి నామినేషన్‌తో పాటు సెల్ఫ్ డిక్లరేషన్‌ను దాఖలు చేయడంలో విఫలమైతే, అతను/ఆమె దానిని నామినేషన్ వేసే చివరి తేదీ సాయంత్రం 5 గంటలలోపు దాఖలు చేయాలని పేర్కొన్నారు. డిక్లరేషన్ కోసం అఫిడవిట్ కాని,నోటరీ కాని అవసరం లేదని తెలిపారు. అన్ని నిలువు వరుసలను పూరించాలి. ఏ కాలమ్‌ను ఖాళీగా ఉంచకూడదన్నారు. ఏదైనా సంబంధించిన దానికి అందించడానికి సమాచారం లేకుంటే,సందర్భానుసారంగా నిల్ లేదా వర్తించదు అని పేర్కొనాలన్నారు. పోస్టల్, బ్యాంక్ ఖాతా లేదా ఇతర బ్యాంక్ లలో ఖాతాలు అయినా నామినేషన్ వేసే అభ్యర్థి నూతన బ్యాంకు ఖాతా తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ,బిసికులాల అభ్యర్థులకు కులధృవీకరణ పత్రం తప్పని సరిగా జతచేయాలన్నారు. సర్పంచ్,వార్డు మెంబర్ సెక్యూరిటీ డిపాజిట్ చేయవలసి ఉంటుందని, సూచనలను నామినేషన్ వేసే అభ్యర్థులు తప్పకుండా పాటించాలని అన్నారు.

# జన నాయుకురాలు,నాయకుడికి జన సముద్రం

- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఏటూరునాగారం సర్పంచ్ అభ్యర్థి గుడ్ల శ్రీలత - దేవేందర్
- నామినేషన్ వేస్తున్న సందర్బంగా సుమారు వెయ్యి మందితో నామినేషన్ పక్రియ పూర్తి చేశారు
- బొడ్రాయి, హనుమాన్ టెంపుల్ వద్ద గుడ్ల శ్రీలత-దేవేందర్ ఆశీర్వాదం తీసుకొని ప్రారంభించిన ఎన్నికల సమరం
- మంత్రి ధనసరి సీతక్క ఆశీస్సులతో అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీకి ఓటు వేసి గెలిపించాలీ
- స్థానికంగా నిత్యం ప్రజలతో ఉంటూ అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తున్న గుడ్ల శ్రీలత-దేవేందర్



**ఏటూర్ నాగారం నవంబర్ 29 ప్రజా జ్యోతిః** ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ నందు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా గుడ్ల శ్రీలత –దేవేందర్ వార్డ్ మెంబెర్స్ నామినేషన్ వేస్తున్న సందర్భంగా సుమారు వెయ్యి మందితో కరకట్ట, హనుమాన్ టెంపుల్ వద్ద నుండి గ్రామపంచాయతీ వరకు ర్యాలీని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గుడ్ల శ్రీలత దేవేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు చిటమట రఘు మాట్లాడుతూ నిత్యం ప్రజలలో ఉండి ప్రజా సమస్యలకు కృషి చేసే వ్యక్తులు గుడ్ల శ్రీలత –దేవేందర్ అని అన్నారు. గుడ్ల శ్రీలత–దేవేందర్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు వివరించారు:మహిళకు ఉచిత బస్సు,ఆరోగ్య శ్రీ రూ. 10లక్షలకు పెంపు,రూ. 500కు గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,సన్నాలకు రూ. 500 బోనస్,రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం,ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ,ఆత్మీయ భరోసా,రైతు భరోసా,రైతు రుణమాఫీ,కొత్త రేషన్ కార్డులు,వరుస నోటిఫికేషన్ లతో ఉద్యోగ నియామకాలు రాష్ట్ర ప్రభుత్వం. చేపడుతుందన్నారు. ఏటూరునాగారం మండలంలో మంత్రి సీతక్క కృషి తో 20 నెలలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిన పలు రకాల **అభివృద్ధి పనులు పథకాలుః**85 లక్షలతో ఏటూరునాగారం చాపల మార్కెట్ నుండి వై జంక్షన్ వరకు సెంటర్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు5 కోట్ల రుపాయలతో ఏటూరునాగారం బస్ డిపో పనులు ప్రారంభం. 6 కోట్ల 80 లక్షల రుపాయలతో ఏటూరునాగారం మండలంలోని ఎస్.సి సబ్ ప్లాన్ ద్వారా సి.సి రోడ్ల నిర్మిణం8 కోట్ల రుపాయలతో ఎస్.టి. సబ్ ప్లాన్ ద్వారా సి.సి రోడ్ల నిర్మాణం.రైతులకు 2 లక్షల రుపాయల రుణమాఫీతో పాటు రైతు బరోస ప్రతి ఎకరానికి సం? రానికి 12 వేల రుపాయలు..ప్రతి కుటుంబానికి ఒక్కరికి 6 కిలోల చొప్పున 3నెలల ముందుగానే సన్న బియ్యం పంపిణీ చేసిన మన ప్రజా ప్రభుత్వం. ఏటూరునాగారం మండలంలో తొలి విడతగా 500 ఇందిరమ్మ ఇండ్లకు పట్టల పంపిణి 2 విడతలో మరో 500 ఇందిరమ్మ ఇండ్లకు అనుమతులు ఏటూరునాగారం మండలంలో 2 కోట్ల 50 లక్షలతో (ముక్కెర లాలయ్య ఇంటి నుండి ఓడగూడెం వరుకు సి.సి రోడ్లకు నిర్మాణం అనుమతులు జరిగినవి. 5కోట్ల 50 లక్షలతో చాపల మార్కెట్ నుండి రంగారావు క్వాటర్స్ వరకు, రాంనగర్, రామన్నగూడెం మరియు లంబడితాండసి.సి రోడ్ల బి.టి రోడ్ల నిర్మాణం జరిగినది. 16కోట్ల 50 లక్షలతో దొడ్ల- కొండాయి గ్రామల మధ్య జంపన్న వాగుపై జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులు2కోట్ల 50లక్షలతో క్రిటికల్ కేర్ ఏమర్జన్సీ కొరకు 30 పడకల హస్పిటల్ నిర్మాణం 1 కోటి రుపాయలతో కూరగాయల మార్కెట్ భవన సముదాయం కోరకు అనుమతులు. ఏటూరునాగారం టూ హన్మకొండ నేషనల్ హైవే 163 పోలీస్ స్టేషన్ ముందు నుండి గత 25 సంవత్సరాలుగా ముసివున్న రోడ్డుకు మంత్రి సీతక్క గారు పైఅధికారులతో మాట్లాడి అనుమతులు తెచ్చిన్నారు. ఏటూరునాగారం మండలంలో 16 వందల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డ్స్ పంపిణీ చేసిన మన ప్రజా ప్రభుత్వంనూతనంగా 8.60 కోట్ల రూపాయలు సీసీ రోడ్లు అండ్ సైడ్ డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు. ఈ కార్యక్రమంలో ములుగు గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ మహిళలు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ ఊపిరి దీక్షా దివాస్

**బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న**




**చెన్నారావుపేట నవంబర్ 29 ( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండల పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా దీక్ష దివాస్ కార్యక్రమం నిర్వహించి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న మాట్లాడుతూ దీక్షా దివాస్ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన చారిత్రక రోజు, గల్లీ గల్లీని కదిలించి, ఢిల్లీని ఉరికించిన దీక్ష అని పేర్కొన్నారు. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో.. అంటూ 2009, నవంబర్ 29న తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమనేత కేసీఆర్ గారు ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు అని అన్నారు. తెలంగాణ గతిని మార్చిన దీక్ష దివాస్ నేటితో 16 సంవత్సరాలు పూర్తి చేసుకుంది అని తెలిపారు. తెలంగాణ స్వరాష్ట్ర పోరాటానికి సగర్వంగా జై కొడుతూ,కేసీఆర్ అద్భుత పోరాటా స్పూర్తిని స్మరించుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మురహరి రవి, మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య. సొసైటీ డైరెక్టర్ జున్నుతుల మహేందర్ రెడ్డి. మండల వర్కింగ్ ప్రెసిడెంట్. అనుముల కుమారస్వామి. కొండవీటి ప్రదీప్ కుమార్. మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్. బానోత్ గణేష్. మాదారపు శ్రీనివాస్. మండల యూత్ ప్రెసిడెంట్ మంచోజు మనోజ్.. మాజీ సర్పంచులు కుండే మల్లయ్య. హంస విజయరామరాజు. మండల నాయకులు ములుక సాంబయ్య కవి. గట్ల రాంబాబు. కిష్టయ్య. గ్రామ పార్టీ అధ్యక్షుడు కందగట్ల సాంబయ్య. మెడబోయిన కుమారస్వామి. మూడు రమేష్. మండల సోషల్ మీడియా ఇన్చార్జి బోడ మురళి నాయక్. గుడిసెల సురేందర్. బాపూరావు. మహమ్మద్ బాసు. ధోనిమనమ్మ. బాపు. యూత్ నాయకులు దాసరి రామ్ పటేల్. మురహరి వంశి. గట్టు విష్ణు. పాలకుర్తి వెంకన్న. సూరయ్య వీరస్వామి చిరంజీవి మాదారపు. నరసయ్య. మంద చిన్ను. నవీన్. మండల మాజీ ప్రజాప్రతినిధులు. మాజీసర్పంచులు. మాజీ ఎంపిటిసిలు. మండల కమిటీ సభ్యులు. మాజీ వార్డ్ మెంబర్లు. మండలం నాయకులు. అన్నిగ్రామాపార్టీ అధ్యక్షులు. గ్రామ పార్టీ నాయకులు. కార్యకర్తలు. పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# వనదేవతల ఆడబిడ్డ ఆదివాసీ లక్ష్మీదేవరలకు విడిది కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**- ఆదివాసీ నాయక పోడ్ దెబ్బ వ్యవస్థాపక అధ్యక్షుడు దబ్బ సుధాకర్ నాయక పోడ్**







**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టం (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలకేంద్రంలో సమ్మక్క సారలమ్మల ఆదివాసీ అస్తిత్వ పోరాట అమరవీర వనితలైన సమ్మక్కసారలమ్మ ల ఆడబిడ్డ అయిన ఆదివాసీ లక్ష్మీదేవర గుడారపు పండగ కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్యఅతిథులుగా నాయక పోడ్ దెబ్బ వ్యవస్థాపక అధ్యక్షుడు దబ్బ సుధాకర్ నాయక పోడ్,నాయక పోడ్ దెబ్బ వ్యవస్థాపక నిర్మాణ కో ఆర్డినేటర్ దళితరత్న నెమలి నర్సయ్య మాదిగ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచంలో ఏజాతికి లేని ఆచార సంప్రదాయ సంస్కృతి ఆదివాసీలలో నాయకపోడ్ లకు అపారమైన అస్తిత్వం ఉందని అందులో భాగమే ప్రత్యక్షంగా నాయక పోడ్ తెగలకు అస్తిత్వ సంస్కృతి సంప్రదాయమైన పండుగల లోఉమ్మడి వరంగల్ జిల్లాలో లక్ష్మీదేవర,ఘట్టమ్మ తల్లి పాండవులుగా ఖమ్మం జిల్లాలో కుర్రాజుల జాతరగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో భీమన్న గజాలుగా ఎన్నో రకాల నృత్యాలు గల సంస్కృతి ఉందని అన్నారు. దేశంలో ఆదివాసులు ఎక్కువ సంస్కృతి సంప్రదాయాలు నాయక పోడ్ లకే ఉందని, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఆదివాసీలలో ముఖ్యంగా నాయక పోడులంతా చైతన్య మై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలతో అభివృద్ధి నిధుల సమీకరణ, సంప్రదాయాల పరిరక్షణ జనాభాలకు అనుగుణంగా దేశ,రాష్ట్ర జనాభాలో మన జాతి అన్నిరంగాలలో అభివృద్ధి చెందడం కోసం మన వాటా మనకు దక్కేంత వరకు ఉద్యమించాల్సిన బాధ్యత నాయక పోడ్ తెగలో ఉన్నటువంటి ప్రతి ఆదివాసీ బిడ్డ ఉద్యమించాల్సిన అవసరం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. అదే సందర్భంగా ఎన్నో దశాబ్దాలుగా మేడారం జాతర లో సమ్మక్కసారలమ్మ వన దేవతలు గద్దెలకు చేరక ముందే ఒక్కరోజు,రెండు రోజుల ముందుగానే సమ్మక్క సారలమ్మ వనదేవతలు ఆడబిడ్డ ఆదివాసీ లక్ష్మీదేవర ముందే వచ్చి గద్దెలు తొక్కుతుందని అట్లాంటి ఇల వేల్పు లక్ష్మీదేవరలకు, మేడారంలో వనదేవతల ప్రాంగణాన్ని కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తామంటున్న ప్రభుత్వాలు సమ్మక్క సారలమ్మల ఆడబిడ్డ లక్ష్మీ దేవరాలకు విడిది కేంద్రాలు ఏర్పాటు చేసే దానికి కనీసం ఆ దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేయకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయక పోడ్ దెబ్బ పోలిట్ బ్యూరో సభ్యులు,బొల్లెం సారయ్య,నాయకపోడ్ దెబ్బ ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జి గాలి సమ్మయ్య నాయకపోడ్,ఆదివాసీ నాయకపోడ్ దెబ్బ విద్యార్థి విభాగం తెలంగాణ స్టేట్ ఇంచార్జి ఉనేని మధు,నాయక పోడ్ దెబ్బ మహిళ విభాగం స్టేట్ ప్రచార కో కన్వీనర్ తైనవేణి సరోజన నాయక పోడ్,తెగలో ఏఎస్పై గుర్రం యాదగిరి,నాయకపోడ్ దెబ్బ న్యాయ విద్యా పరిశోధక విభాగం జాతీయ నాయకుడు గుంటి రాజు,నాయకపోడ్ దెబ్బ కూలీకార్మికుల హక్కుల విభాగం ఉమ్మడి జిల్లాల కన్వీనర్ అరిగెల స్వామినాథ్, ఆదివాసీ నాయక పోడ్ దెబ్బ ములుగు జిల్లా కో చైర్మన్ గుర్రపు రామన్న,నాయకపోడ్ దెబ్బ యువసేన విభాగం ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు ముసలి కనకయ్య,నాయక పోడ్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడురమేష్,నాయకపోడ్ దెబ్బ మహిళా సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకురాలు పెద్ది రామక్క, నాయకపోడ్,వేలాది మంది నాయక పోడ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన భూపాలపల్లి డిసిసి ప్రెసిడెంట్ బట్టు కర్ణాకర్



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, నవంబర్ 29:** ఏ శంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షునిగా ఎన్నికైన బట్టు కర్ణాకర్ శనివారం రోజున మినిస్టర్స్ క్వార్టర్ కార్యాలయం నందు ఐటి మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి బొకే శాలువాలతో సన్మానించి స్వీట్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు కర్ణాకర్ కు శుభాకాంక్షలు తెలియజేసి పార్టీ కోసం అహర్నిశను కష్టపడాలని సూచించారు.పిసిసి చీఫ్ మహేష్ గౌడ్ ను సన్మానించిన బట్టు కర్ణాకర్శనివారం రోజున హైదరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ గాంధీ భవన్ లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్(%ాజజ%) అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హాజరై మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ లో కష్టపడి పని చేస్తే అవకాశాలు వస్తాయి అని తెలుపుతూ,ఉదాహరణ మీ అందరితో కలిసి పనిచేసిన బట్టు కర్ణాకర్ రే నిదర్శనం అని తెలిపారు. రాబోయే స్థానిక గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులని అత్యధిక మెజారిటీ తో రాష్ట్ర వ్యాప్తంగా గెలిపించాలని వారు కోరారు.అనంతరం జయశంకర్ భూపాలపల్లి నూతన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

## పక్కాగా అభ్యర్థుల ప్రచార ఖర్చు నమోదు : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి) :** గ్రామ పంచాయతీ ఎన్నికల పోటీలో నిలిచే అభ్యర్థుల ఖర్చులను నిర్ణిత ఫారంలో జాగ్రత్త గా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. అభ్యర్థుల ప్రచార ఖర్చు నమోదు చేసే అంశంపైన వ్యయ పరిశీలకులు జయశ్రీ, ఎక్స్పెండిచర్ మానటరింగ్ నోడల్ ఆఫీసర్ కోదండ రాములు, మండల వ్యయ పరిశీలకులు, అన్ని మండలాల ఎంపీడీఓ ల తో మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ శనివారం రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో అభ్యర్థులు ఎంత మేరకు ఖర్చు పెట్టాలనే అంశం మీద పూర్తిగా ఎంపీడీఓ లు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల ఖర్చు పరిమితిని ఎన్నికల సంఘం నిర్ణయించిందన్నారు. ఫైనల్ గా పోటీలో ఉండే అభ్యర్థులకు ఇచ్చిన ఎన్నికల వ్యయముల ఖాతా నిర్వహణ రిజిస్టర్ లో పొందుపరిచిన ప్రొఫార్మా 1,2,3 లలో నమోదు అయిన ఖర్చు వివరాలని వ్యయ పరిశీలకులు పక్కాగా చెక్ చేయాలన్నారు. ఎఫ్ ఎస్ టి, ఎస్ఎస్ టి, ఎంసిఎంసి టీం లు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ రేట్ చార్ట్ ప్రకారం మాత్రమే అభ్యర్థుల ఎన్నికల వ్యయ ఖర్చు లను పక్కాగా నమోదు చేయాలన్నారు. ఎంపీడీఓ లు తహసీల్దార్ లు సమన్వయము చేసుకొని పోటీలో ఉండే అభ్యర్థులకు వివిధ రకాల అనుమతులను నిర్ణిత గడువు లోగ ఇవ్వాలన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**-వినూత్నంగా ఆలోచించి కొత్త కొత్త ఆవిష్కరణలకు బీజం వెయ్యాలి**

**-జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి పింకేష్ కుమార్**




**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 29 ( ప్రజాజ్యోతి) :** విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, వినూత్నంగా ఆలోచించి కొత్త కొత్త ఆవిష్కరణలకు బీజం వెయ్యాలని జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి పింకేష్ కుమార్ అన్నారు. స్థానిక సాన్ మారియా ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఇన్స్పైర్, సైన్స్ ఫెయిర్ కార్యక్రమం డిఎల్సిసి, డివిల్ బిపిసి కార్యక్రమం శనివారం ముగిసినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి పింకేష్ కుమార్ హాజరై ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని వారి తరగతి గదులలో బోధిస్తున్నటువంటి విజ్ఞాన శాస్త్రాన్ని వంట పట్టించుకొని బయటి ప్రపంచాన్ని ఆ దృక్పథంతో గమనించి, వారు నేర్చుకున్న శాస్త్రీయ అంశాలను నిజ జీవితానికి అనవయించుకొని, వినూత్నంగా ఆలోచించి కొత్త కొత్త ఆవిష్కరణలకు బీజం వెయ్యాలని సూచించారు. ఈసారి విజేతలుగా నిలువని విద్యార్థులందరూ వచ్చే సంవత్సరం ఇదే కార్యక్రమానికి మరింత మెరుగుగా ప్రాజెక్టు తీసుకొని రావాలని, వచ్చేసారి విజేతలుగా నిలవాలి అని అన్నారు. విజేతలందరికీ ఆయనశుభాకాంక్షలు తెలియజేశారు. పాల్గొన్న విద్యార్థులందరికీ ఆశీస్సులు అందించారు. అలాగే ఈ కార్యక్రమ నిర్వహణకు కృషిచేసిన కార్యాలయ సిబ్బందిని, ఆతిథ్యం ఇచ్చినందుకు సాన్ మారియా ఉన్నత పాఠశాల సిబ్బందిని యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమం ముగింపు సమావేశం లో మొత్తం 40 మంది విజేతలకు ముఖ్య అతిథి సర్టిఫికెట్ మరియు శీల్డులు అందించారు. ఇందులో సైన్స్ ఫెయిర్ 7 సబ్ థీమ్స్ లో జూనియర్, సీనియర్ విభాగాల్లో మొదటి రెండో బహుమతి, ఇన్స్పైర్ లో 8 రాష్ట్ర స్థాయి ఎంపికలు, సెమినార్ విభాగంలో మొదటి, రెండవ %ూవీ% తయారీలో మొదటి, రెండవ బహుమతులు ఉన్నాయి. పాల్గొన్న అందరికి ( విద్యార్థులు, గైడ్ టీచర్లు ) పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందచేయ్యటం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ ఎస్ లో చేరికలు

**పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి నవంబర్ 29 ప్రజా జ్యోతి:** మాజి మంత్రి వెల్లి దయాకర్ రావు ఆదేశాల మీదబీఆర్ఎస్ పార్టీ లో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ కొస్యల్య స్వామి నాయక్రాయపర్తి మండలం మైలారం గ్రామంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ కొస్యల్య స్వామి నాయక్ బీఆర్ఎస్ పార్టీ లో చేరారు, మైలారం గ్రామానికి చెందిన పెరటి యాదవ రెడ్డి శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరగా తిరిగి సొంత గూడు ఆయన బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గులాబీ కండువా కప్పి పార్టీలోనికిఆహ్వానించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.మరియు రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి సర్పంచ్ అభ్యర్థి గాడిపెల్లి రాజు,పార్టీ ముఖ్య నాయకులు గబ్బేట యాకయ్య, గాడిపెల్లి రాములు, కోల సంపత్, సంకినేని ఎల్లస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హోరు పార్టీల నామినేషన్ల జోరు

**రాయపర్తి నవంబర్ 29 ప్రజా జ్యోతి:**



వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని 40 గ్రామపంచాయతీలకు మొదటి విడతలో స్థానిక సంస్థల ఎన్నికలు ఈనెల 11వ తేదీన నిర్వహిస్తుండడంతో 27 నుండి 29 వరకు మొదటి దశ ఎన్నికల కోసం నామినేషన్లు గత మూడు రోజులుగా స్వీకరిస్తున్నారు కాగా శనివారం చివరి రోజు కావడంతో వివిధ పార్టీల అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులు జోరుగా నామినేషన్లను వేశారు. సందర్భంగా వివిధ పార్టీల నుండి అనేక మంది సర్పంచ్ వార్డు సభ్యులుగా నామినేషన్లు వేశారు. కాగా 13 క్లస్టర్ కేంద్రాలలో సందడి గా పండుగ వాతావరణం నెలకొంది. ఇక్కడ చూసిన చర్చలు, అభ్యర్థుల గెలుపు కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఎన్నికల వాతావరణం వేడెక్కింది. నెల 11న ఎన్నికలు ఉండడంతో ఇప్పటినుంచి వివిధ పార్టీల నాయకులు వార్డు సభ్యులు ఓటర్లకు ఛాయిలాలు ప్రకటిస్తూ మభ్యపెడుతూ ఓట్లు తమకే వస్తాయని ధీమాలను వ్యక్తం చేస్తున్నారు. గెలుస్తారో ఎవరు ఓడుతారో చూడాలి మరి అని ప్రజలనుకుంటున్నారు..

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం



**చిట్యాల( ప్రజా జ్యోతి) నవంబర్ 29,** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. శనివారం మండలంలోని చల్లగరిగ ప్రభుత్వ పాఠశాలలో డి సి పి యు చైల్డ్ హెల్ప్ లైన్ డిహెచ్ఈడబ్ల్యూ తెలంగాణ సాంస్కృతిక సారథి విభాగాల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు తిరుపతి తెలిపారు బాల్య వివాహాల చట్టం 2006 గూర్చి ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలని బాల్యవివాహాల కు ఎవరు ప్రోత్సహించిన చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారని ఈ సందర్భంగా అన్నారు. ప్రభుత్వం కల్పించిన టోల్ ఫ్రీ నెంబర్లు 1098, 181, 1930 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు ఈ కార్యక్రమంలో డిసిపియు సోషల్ కుమార్ టి హెచ్ ఈడబ్ల్యూ మమత తెలంగాణ సాంస్కృతిక సారథి ఎర్రన్న బృందం సహాయ ఎండిఓ ప్రభులత కోమల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ, శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# నేటి నుండి రెండవ విడత నామినేషన్ ప్రక్రియ

**జనగాం, నర్మెట్ట, తరిగొప్పుల, బచ్చన్నపేట మండలాల్లో నామినేషన్ స్వీకరణ కి ఏర్పాట్లు పూర్తి**

**ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి) :** సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరిగే రెండవ విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియకి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. (ఈ నెల 30వ తేదీ) నేటి నుండి డిసెంబర్ 2 వ తేదీ వరకు జనగాం, నర్మెట్ట, తరిగొప్పుల, బచ్చన్నపేటమండలాలకుసంబంధించిన79గ్రామపంచాయతీలు, 710 వార్డులకు జరిగే రెండవ విడత నామినేషన్ ప్రక్రియకి సంబందించి అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉన్నారన్నారు. నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని, 5 గంటలకు నామినేషన్ కేంద్రం గేటు మూసివేయాలని, నామినేషన్ కేంద్రంలో రద్దీ లేకుండా నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణలో అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలని, నామినేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించరని, నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.

నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల సంఘం జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు.

# నేటి అమరవీరుల వర్ధంతి సభను జయప్రదం చేయండి

**- తెలంగాణ రైతు కూలీ సంఘం (ఏఐకేఎంకేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాదన్న**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగులో ఆదివారం జరగనున్న గోదావరిలోయ ప్రతిఘటనోధ్యమ అమర వీరుల వర్ధంతి సభను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్)రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాదన్న పిలుపునిచ్చారు.శనివారం ములుగు సిపిఐ(ఎంఎల్) కార్యాలయంలో పల్లెబోయిన స్వామి అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.కొందరి మరణం హిమాలయాలకంటే ఉన్నతమైనదని,తరిమెల నాగిరెడ్డి,దేవులపల్లి వెంకటేశ్వరరావు,కోల్ల వెంకయ్య,చంద్ర పుల్లారెడ్డి, పొట్ల రామనర్సయ్య,నీలం రామచంద్రయ్య తదితరులు ఆకోవలోకి వస్తారనిఅన్నారు. నిస్వార్థంగా సమాజంలో దోపిడీ,పీడన పోవాలని, భూమి,భుక్తి,దేశ విముక్తి కోసం,పీడిత,తాడిత ప్రజలకు అండగా ఉంటూ తుది శ్వాస వరకు పనిచేస్తూ గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో ప్రాణాలర్పించినసామ అంతిరెడ్డి,పూలక్క, కొండన్న,మధుసూదన్ రాజ్, మండ్ల సుబ్బారెడ్డి,వినోదన్న, దాట్ల వెంకటరామ రాజు, ముత్తెబోయినవెంకట్రామయ్య,దామోదర్(వనంనారాయణ)రామన్న గౌడ్,సోమాచారి,భూపతన్న, సురేష్,మధు,అశోక్,రంగన్న, భూరెడ్డి కృష్ణారెడ్డి(జనార్ధన్) సోయం కన్నయ్య,నర్సయ్య, మురళి,అవిలి ర%శీ%భక్క, బొమ్మిడి సమ్మయ్య (జనార్ధన్),చక్రపాణి,గౌరన్న, భారతక్కతదితర గోదావరి లోయ



ప్రతిఘటనోద్యమ అమరవీరులను స్మరిస్తూ సభ జరుపుతున్నట్లు తెలిపారు. నిత్యవసర సరుకుల ధరలు పేద,మధ్యతరగతి వర్గాలకు భారంగా తయారయ్యాయని, పాలక వర్గాలు పేదలకు కూడు,గుడ్డ,నీడ కల్పించ లేకపోయాయని,పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉత్పత్తి వనరులపై హక్కు కోసం అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలని ఆదివారం ములుగులో జరగనున్న అమరవీరుల వర్ధంతి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతుకూలీ సంఘం ఏఐకే ఎంకేఎస్ ములుగు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బానోత్ నరసింహ,పల్లెబోయిన స్వామి,జిల్లా కార్యవర్గ సభ్యులు మాట్ల కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ దీక్ష దివస్ కార్యక్రమం

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో 2009 నవంబర్ 29న ప్రారంభించిన ఆమరణ దీక్ష, ఉద్యమం గతిని మలుపు తిప్పిందని.సరికొత్త చరిత్రకు నాంది పలికిందని తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేసింది కెసిఆర్ అని బిఆర్ఎస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ములుగు పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్ ఆధ్వర్యంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి దీక్ష దివస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం అనంతరం తెలంగాణ ఉద్యమకారులను శాలువాలతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రానే రాదు,కానే కాదు అన్న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును సబ్బండ వర్గాలను ఏకంచేసి సుసాధ్యం చేసి చూపిన ఘన చరిత్ర కేసిఆర్ ది అని అన్నారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష సాధనకు అలుపెరగని పోరాటం చేసిన చరిత్ర కేసీఆర్ ది అని పేర్కొన్నారు. పదవులే కాదు,తెలంగాణ కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ ధీరత్వం కేసీఆర్ దని,తెలంగాణ అజరామర చరిత్రకు వీరోచిత సంతకం కేసీఆర్.నాలుగు కోట్ల ప్రజల్లో మార్మోగే జై తెలంగాణ అనే



రణనినాదం కేసీఆర్ దని తెలిపారు. నవంబర్ 29న కేసీఆర్ దీక్ష లేకుండా డిసెంబర్ 9 ప్రకటన లేదు.డిసెంబర్ 9 ప్రకటన లేకుండా తెలంగాణ రాష్ట్రం లేదు.దశాబ్దాల పోరాటంతోనే తెలంగాణ సిద్ధించింది తప్ప పాలకుల దయాదాక్షిణ్యా లతో కాదన్నది అక్షర సత్యం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన కెసిఆర్ దీక్షా కాలం ఉద్యమజ్ఞాపకాలు నాగుండెలో పదిలంగా ఉన్నాయని,జైతెలంగాణఅనినిలదీస్తున్నాయనితెలిపారు.తెలంగాణ స్ఫూర్తి నిత్యం రగిలిస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలోమాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్,గరిగె రఘు,ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంద, దమ్మన్నపేట, రామారం, దివిటీపల్లి సర్పంచ్ల చేత నామినేషన్ దాఖలు చేయించే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు



**వర్ధన్నపేట నవంబర్ 29, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద, దమ్మన్నపేట, రామారం, దివిటీపల్లి గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమంలో ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అభ్యర్థులతో కలిసి నామినేషన్‌లు అధికారికంగా దాఖలు చేయించి, వారికి పూర్తి మద్దతు ప్రకటించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

## మద్యం డబ్బులతో ప్రలోభపెట్టే అభ్యర్థులను ఓడించాలి

**ప్రజా సమస్యల పట్ల నిబద్ధతతో పనిచేసేవారిని గెలిపించాలి-హామీలు ఇచ్చి విస్మరించిన పాలక పార్టీల మద్దతు దారులను మట్టికరిపించాలి-చెన్నారావుపేట మండల సమావేశంలో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**



**చెన్నారావుపేట నవంబర్ 29 ( ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో డబ్బు మద్యం ఇతర ప్రలోభాలతో ఓట్లు దండుకొని గెలువాలనుకునే అభ్యర్థులను ఓడించి గ్రామ ప్రజా సమస్యలపై అవగాహన కలిగి పరిష్కారం కోసం నిబద్ధతతో నిలబడి పోరాడే వారిని సర్పంచులుగా వార్డు మెంబర్లుగా ఎన్నుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ కోరారు. ఎంసిపిఐ(యు) చెన్నారావుపేట మండల సమావేశం కామ్రేడ్ మహమ్మద్ గోర్మియా అధ్యక్షతన పాపయ్య పేట గ్రామంలో జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పాలక పార్టీలు రాజకీయాలను వ్యాపారంగా మార్చి ఓటర్లను అంగట్లో సరుకులాగా కొనుగోలు చేసి గెలిచి ప్రజలను నిండా ముంచుతున్నారని ఈ క్రమంలో ప్రజా సమస్యలను విస్మరించి సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారని అలాంటి ప్రలోభ పెట్టే అభ్యర్థుల పట్ల గ్రామీణ ప్రజలు ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్రామాల్లో సమస్యలు పేరుకు పోవడానికి పాలకుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని స్థానిక సంస్థలకు తగినన్ని నిధులు కేటాయించకుండా స్థానిక సంస్థలను నిర్వీర్యపరుస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో స్థానిక సమస్యలపై అవగాహన చిత్తశుద్ధి నిజాయితీ కలిగిన అభ్యర్థులను సర్పంచులుగా వార్డు మెంబర్లుగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ వ్యవస్థను పటిష్ట పరిచే విధంగా స్థానిక సంస్థలకు ప్రత్యక్షంగా 50 శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకపోతే గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. కొత్తగా ఎన్నికయ్యే అభ్యర్థులు రాజకీయాలకతీతంగా గ్రామాల అభివృద్ధి కోసం పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందని అందుకని ప్రజా సమస్యల పరిష్కార కోసం నికరంగా నిలబడే ఎంసిపిఐ(యు) బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న మండల కన్వీనర్ జన్ను రమేష్ కో కన్వీనర్ అబ్బదాసి అశోక్ మండల నాయకులు మొర్రి శ్రీను రాజిరెడ్డి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.